122) సామంతం

ప॥ ఇద్దరు దేహసంబంధ మిదివో మాయ। గద్దించి యాడవుండునో కడసారి తాను ॥

చ॥ తోడబుట్టినమమత తొడగి కొన్నాళ్ళకు। వాడికె పుత్త్రులమీదవలె నుండుదు।
వేడుక వారెవ్వరో వీరెవ్వరో కాని। కూడపెట్టీ వీరికే కొట్లాడీ వారికే ॥

చ॥ తల్లిమీద గలభక్తి తనకే కొన్నాళ్ళకు। యిల్లాలుమీదవలె నింత వుండదు।
వెల్లవిరి నది యెంత విచారించ నిది యంత। యిల్లుముంగి లొక్కరిది యెరవు వొక్కరిది ॥

చ॥ నీతితో శ్రీవేంకటేశునిత్యసేవ కొన్నాళ్ళ-। కీతల సంసారమెంత యితవుగాదు।
ఆతడెట్టు యివియెట్టు అందరూ నెఱిగినదే। చేతు లొకటిమీదట చిత్త మొకయందు ॥